

# అధికారులు విశ్రమించొద్దు

## వరదలపై జిల్లా మంత్రి పువ్వాడ సమీక్ష

**భద్రాచలం, జూలై 22( మనం న్యూస్ ):** ఎగువన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వివిధ ప్రాజెక్ట్ ల నుండి విడుదల అవుతున్న నీరు భారీగా వచ్చి చేరుతున్న దరిమిలా గోదావరి ఉధృతి ఎప్పుడైనా పెరిగే అవకాశం ఉందని, అధికార యంత్రాంగం విశ్రమించరాదని వరదలను నిత్యం స్వీయ పర్యవేక్షిస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. శనివారం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి, వరదల ప్రత్యేక అధికారులు అనుదీప్, కృష్ణ ఆదిత్య, గౌతమ్ పోట్రు, జిల్లా ఎస్పీ వినీత్ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన మూడు రోజుల నుండి గోదావరి పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న పరిస్థితులు, చేపట్టిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఅర్ వరదలపై ఎప్పటికప్పుడు తనకు స్వయంగా ఫోన్ ద్వారా ఇక్కడ పరిస్థితులకు తెలుసుకుంటున్నారని, వరదల వల్ల ప్రజలకు ప్రాణ నష్టం గాని అస్తి నష్టం జరగడానికి వీల్లేదని, ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. భద్రాచలం వద్ద వరద క్రమేపీ తగ్గటం, పెరగటం జరుగుతుందని, పూర్తి స్థాయిలో వరదలు అధీనంలోకి వచ్చే వరకు అధికార యంత్రాంగం విశ్రమించరాదని సూచించారు. అలాగే వరద వచ్చి తగ్గిన ప్రాంతాల్లో, ప్రజల నివాస ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబల కుండా పారిశుధ్య, వైద్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల కు సూచించారు. వర్షాలు, వరదల వల్ల పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి బ్లీచింగ్ చేయాలని, దోమలు వ్యాప్తి నియంత్రణకు మురుగునీటి నిల్వలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, రసాయనాలు చల్లాలని, వ్యాధులు ప్రబల కుండా వైద్య క్యాంపులు నిర్వహించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, తగిన వైద్యాధికారులను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా జరగాలని, సురక్షిత మంచి నీరు సరఫరా చేయాలని, అందుకు గాను అవసరం అయిన ప్రతి చోట మంచినీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల నుండి తరలించిన వారిని అప్పుడే ఇళ్లకు పంపకుండా పూర్తిగా వరదలు తగ్గుముఖం పట్టే వరకు వారికి నచ్చచెప్పి పునరావాస కేంద్రాల్లో ఉండేలా చూడాలన్నారు. వారికి మంచి భోజనం, తాగునీరు, విద్యుత్ తదితర వసతుల ఏర్పాట్లు కొనసాగించాలని అన్నారు. నిత్యం పోలీస్ యంత్రాంగం ఆయా ప్రాంతాల్లో గస్తీ ఎర్పాటు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని పోలీస్ శాఖను ఆదేశించారు.




# మనం

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

ఆదివారం | 23 | జూలై | 2023 | పేజీలు : 9


## 10వేల మందికి లైసెన్స్‌లివ్వడం కర్తవ్యం..

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

సెప్టెంబర్ 23 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది

కేవలం 15 రోజుల్లోనే మొత్తం 2వేల మందికి లైసెన్స్

9 లో



# హ్యాట్రిక్ వీరుడికి నాలుగో సారీ ఛాన్స్..!

- అభివృద్ధి ఫలాలు అందించడం
- అందరికీ అందుబాటులో ఉండడం
- ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయించడం
- సీఎం కేసీఆర్ వద్ద పలుకుబడి ఉండడం
- చెక్కు చెదరని క్యాడర్
- సండ్రకు కలిసొచ్చే అంశాలు
- రాబోయే ఎన్నికల్లో గెలుపు సునాయాసమే...!
- సత్తుపల్లి ఇక అన్ని రంగాల్లో ముందంజే..



సత్తుపల్లి అంటే జలగం, తుమ్మల గుర్తుకొస్తారు. ఇది ఒకప్పటి మాట. ఇప్పుడు సత్తుపల్లి అంటే సండ్ర వెంకటవీరయ్య అడ్డా. ఇది నియోజకవర్గ వాసుల మనోగతం.....

2 లో

# బీఆర్ఎస్ కు మిగిలింది నాలుగు నెలలే

- అధికారం ఎవడబ్బా సొత్తు కాదు
- తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి
- అశ్వారావుపేట లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు



**అశ్వారావుపేట, జూలై 22(మనం న్యూస్) :** బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇంకా నాలుగు నెలలు మాత్రమే మిగులుందని... కేసీఆర్ మాయమాటలకు కాలం చెల్లిందని... రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రాష్ట్రంలో ఎగురనుందని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా ఎన్నికై తొలిసారిగా అశ్వారావుపేట నియోజకవర్గానికి విచ్చేసిన పొంగులేటికి తొలుత భారీ కార్ల ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్ఎస్ సహా ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, 2లో..

# హ్యాట్రిక్ వీరుడికి నాలుగో సారీ ఛాన్స్



- అభివృద్ధి ఫలాలు అందించడం
- అందరికీ అందుబాటులో ఉండడం
- ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయించడం
- సీఎం కేసీఆర్ వద్ద పలుకుబడి ఉండడం
- చెక్కు చెదరని క్యాడర్
- సండ్రకు కలిసొచ్చే అంశాలు
- రాబోయే ఎన్నికల్లో గెలుపు సునాయాసమే...!
- సత్తుపల్లి ఇక అన్ని రంగాల్లో ముందంజే..

**ఖమ్మం, జూలై 21(మనం బ్యూరో) :** సత్తుపల్లి అంటే జలగం, తుమ్మల గుర్తుకొస్తారు. ఇది ఒకప్పటి మాట. ఇప్పుడు సత్తుపల్లి అంటే సండ్ర వెంకటవీరయ్య అడ్డా అని చెప్పవచ్చు. మూడు సార్లు ఎంఎల్ఏగా గెలుపొందడం, మచ్చ లేని, అవినీతికి తావులేని పాలన అందించడం, అభివృద్ధి ఫలాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం, ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ అందరికీ అందుబాటులో ఉండడం, చెక్కు చెదరని క్యాడర్‌ను తయారు చేసుకోవడమే కాదు ప్రతి గ్రామంలోనూ అందరితో అనుబంధం ఉండడం సండ్ర వెంకటవీరయ్యకు ఈసారి కలిసొస్తున్న అంశాలుగా చెప్పవచ్చు. స్థానికుడు కాదని కొంతమంది సోషల్ మీడియాలో ఊదరగొడుతున్నా...సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలుసు..ఎవరేమిటోనని. ప్రజల నాడి పట్టుకున్న సండ్ర రాబోయే ఎన్నికల్లో మరోసారి సత్తుపల్లిలో పాగా వేయనున్నారని, తన సత్తా చాటనున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సండ్ర రాజకీయ ప్రస్థానం, గెలుపు అవకాశాలపై 'మనం' ప్రత్యేక కథనం...

సండ్ర వెంకటవీరయ్య తొలిసారి పాలేరులో 1994లో సిపిఎం నుండి గెలుపొందారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో ఆయన సత్తుపల్లికి వచ్చారు. అలా 2009, 2014, 2018లో టిడిపి అభ్యర్థిగా గెలుపొందారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కేసీఆర్ చెంత చేరి అనేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. సత్తుపల్లి మున్సిపాలిటీకి అనేక నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టారు. మండల కేంద్రాలకు అనేక గ్రామీణ రోడ్లను అనుసంధానం చేయించారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఇంటింటికి వెళ్లి తానే స్వయంగా లబ్ధిదారులకు అందచేసి అందరి మన్ననలు చూరగొన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించడంలో తాత్సారం చేయకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు వెనుకాడకుండా నిత్యం ప్రజల్లో తిరుగుతూ అందరికీ దగ్గరి బంధువయ్యారు. ప్రతి గ్రామంలోనూ నాయకుల పేర్లు పెట్టి పిలిచే సండ్ర గట్టి క్యాడర్‌ను తయారు చేసుకున్నారనడంలో అతిశయోక్తి లేదు.

**అభివృద్ధి మంత్రం...**

తల్లాడ మొదలుకుని సత్తుపల్లి వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎప్పటికప్పుడు పలువురి మంత్రులను సత్తుపల్లికి తీసుకొచ్చి నియోజకవర్గానికి కావాల్సిన పనులు మంజూరు చేయించుకునే వారు. నియోజకవర్గంలో ఆయిల్‌ఫామ్ సాగు పెంచేందుకు విశేష కృషి చేశారు. వేంసూరు మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో ఆ మండల విద్యార్థులు పడుతున్నారు. ఈ విషయాన్ని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కాలేజీ నిర్మాణానికి కృషి చేశారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా నెలకొన్న ప్రతి సమస్యను ఎంతో చాకచక్యంగా పరిష్కరించారు. కుల, మత బేధం లేకుండా అందరితో కలివిడిగా ఉంటూ వారిలో ఒక్కరై పోయారు. నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులంతూ సండ్ర గెలుపు కోసం కష్టపడి పని చేసే వారే. అన్ని పంచాయతీలకు నిధులు తీసుకురావడంలో సండ్ర నేర్పరి. అందుకే ఆయా పంచాయతీల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ఇంకా జరుగుతూనే ఉన్నాయి.

**కాంగ్రెస్‌లోని అనైక్యత అదనపు బలం**

కాంగ్రెస్‌లోని అనైక్యత సండ్రకు అదనపు బలంగా పేర్కొనవచ్చు. సత్తుపల్లి టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య కాంగ్రెస్‌లో చాలా ఉంది. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌తో పాటు టిపిసిసి కార్యదర్శి మానవతారాయ్ టికెట్ ఆశిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మట్టా దయానంద్, మాజీ ఎంపీ పొంగులేటి ఆశీస్సులతో తిరుగుతున్న కొండూరు సుధాకర్ కూడా కాంగ్రెస్ టికెట్ ఆశించి పని చేస్తున్నారు. రాబోయే కాలంలో ఎవరికి టికెట్ వస్తుందనే మీమాంసలో కార్యకర్తలు ఉన్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పని చేస్తున్నారు. వీరి మధ్య అనైక్యత సండ్రకు కలిసొస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీఆర్ఎస్ కు మిగిలింది నాలుగు నెలలే

(మొదటి పేజీ తరువాయి)



అభిమానులు అనేక మంది పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అశ్వారావుపేట మండలంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఈ నెల ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జనగర్జన సమావేశం రాష్ట్ర రాజకీయ సమీకరణాలను మార్చిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం సభను విజయవంతం కాకుండా చేసేందుకు విఫలయత్నం చేశారన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అడ్డంకులు పెట్టినా తమ సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు. బంగారు తెలంగాణ సాధిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ కి కృతజ్ఞతగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలను కానుకగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఒకప్పుడు శ్రీనివాసరెడ్డి కొందరికి నాయకుడని కాంగ్రెస్ లో చేరాక ఇప్పుడు అందరివాడయ్యాడని, పాత, కొత్త కార్యకర్తలు అందరూ కలివిడిగా కలిసి పనిచేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతున్నారన్నారు. నాయకులు అలుపు లేకుండా పోరాడి రాష్ట్రంలో కాంగ్రెస్ ని అధికారంలోకి తెస్తే, తెలంగాణలో రామరాజ్యం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ లో ఒకటే గ్రూప్ ఉందని అది రాహుల్ గాంధీ గ్రూప్ అని ఆయన అన్నారు. మైనార్టీలకు మేలు జరిగింది కేవలం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని, కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. బీజేపీ కి బీఆర్ఎస్ బీ టీమ్ అని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బయటకు కొట్టుకున్నట్టు నటించినా లోపల ఇద్దరూ ఒకటే అని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఉమ్మడి జిల్లాలో ఎక్కడైనా కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి జరిగితే తానే ప్రత్యక్షంగా వచ్చి కార్యకర్తలకు అండగా నిలుస్తానని ఆయన కార్యకర్తలకు అభయం ఇచ్చారు. కొంతమంది పోలీస్ అధికారులు ప్రభుత్వానికి తాబేదార్లుగా పనిచేస్తున్నారని, అధికారం ఎవడబ్బా సొత్తు కాదని, నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, తమ ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులను గుర్తుపెట్టుకొని మరీ తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు జారె ఆదినారాయణ, టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ, జూపల్లి రమేష్, ములకలపల్లి మాజీ జడ్పిటిసి బత్తుల అంజి, మొగళ్ళపు చెన్నకేశవరావు, సర్పంచ్ అట్టం రమ్య, ఎంపీటీసీ వేముల భారతి, ఉప సర్పంచ్ రేమళ్ల కేదార్నాథ్, అల్లాడి వెంకట రామారావు, జూపల్లి ప్రమోద్, గోపి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# చేపల కుంటల సంక్షేమ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

## ఎస్సీలంతా ఐక్యంగా ఉండడం అభినందనీయం

## ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు వంగూరి ఆనందరావు



**నేలకొండపల్లి, జులై 22 (మనం న్యూస్):** మండలంలోని భైరవులపల్లి గ్రామంలో మాదిగల చేపల కుంటలు అభివృద్ధి సంక్షేమ సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా పెద్దపాక రామదాసు, పెదపాక వెంకటేశ్వర్లు తోపాటు మరి కొంతమందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు వంగూరి ఆనందరావు మాదిగ మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీలంతా ఐక్యంగా ఉండడం అభినందనీయమన్నారు. గ్రామానికి చెందిన 50 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎస్సీలంతా చేపల కుంటల నిర్మాణం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ఐక్యంగా ముందుకు సాగడం ఆదర్శనీయమన్నారు. భైరవునిపల్లి చేపల సొసైటీని స్ఫూర్తిగా తీసుకొని ఎస్సీలంతా సమస్యల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలన్నారు. అనంతరం పాత పాలకవర్గానికి వీడ్కోలు పలుకుతూ నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో చేపల సొసైటీ మాజీ అధ్యక్షులు పెదపాక వెంకటేశ్వరరావు, నూతన కమిటీ సభ్యులు పెద్దపాక వెంకటేశ్వర్లు, కంచర్ల వెంకటేశ్వర్లు, పెదపాక రాంబాబు, పెదపాక మైసయ్య, వేముల జకరయ్య, పెద్దపాక మదార్ మాతంగి నారాయణ, మాతంగి మాదారు, మాతంగి రాజా, పెద్దపాక నారాయణ, గోపి, పుల్లమ్మ, ఊటుకూరు మరియమ్మ, సరోజిని, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
కావాల్సిన మండలాలు :
ఖమ్మం జిల్లా : వేంసూరు, పెనుబల్లి, కొణిజర్ల, రఘునాథపాలెం, కామేపల్లి, చింతకాని, ఖమ్మంటౌన్, ఖమ్మం అర్బన్, గాంధీచౌక్, మధిర రూరల్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :
కొత్తగూడెం అర్బన్, కొత్తగూడెం మున్సిపాలిటీ, కొత్తగూడెం క్రైమ్, లక్ష్మీదేవిపల్లి, టేకులపల్లి, చండ్రుగొండ, గుండాల, పాల్వంచ, పాల్వంచ రూరల్, ములకలపల్లి, అశ్వారావుపేట, అశ్వారావుపేట రూరల్, దుమ్ముగూడెం, భద్రాచలం టౌన్, ఇల్లందు రూరల్
మనం
రెండు తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న మనం దిన పత్రిక ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పని చేసేందుకు విలేకర్లు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది
వివరాలకు సంప్రదించండి :
నామా పురుషోత్తం
బ్యూరో చీఫ్, మనం దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా 9866645218

## మణిపూర్ దుర్మార్గానికి ప్రధాన మంత్రిదే భాధ్యత వహించాలి

### టీపిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి



**తిరుమలాయపాలెం, జూలై 22 (మనం న్యూస్):** మణిపూర్ లో కుక్ గిరిజన మహిళలపై సాముహిక అత్యాచారం జరిపి,వారిని నగ్నంగా ఊరిగించే, ముగ్గురు మహిళలను హత్యచేసిన కిరాతకం,అనాగరికతను బిజేపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,హెరిమ్ మోడీ,అమిత్ షాలే భాధ్యత వహించాలని టీపిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి అన్నారు, స్వతంత్ర వచ్చి, దశాబ్దాలు గడుస్తున్నా ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అరాచకాలను అంతం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు.దేశంలో ప్రతి రోజు ఏదో ఒక మూల ఇలాంటి సంఘటనలు జరగడం అన్యాయమని, భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దాడులు రోజు, రోజుకు అధికమవుతున్నాయని ఆరోపించారు,ఈ దాడులను ఎదుర్కోవాలంటే బడుగు, బలహీన వర్గాల ప్రజలంతా ఐక్యం కనంతవరకు ఇలాంటి దాడులు జరుగుతునే ఉంటాయని, ఆవేదన వ్యక్తం చేశారు.మణిపూర్ లో జరిగిన సంఘటనలు మరొక చోట జరగకుండా ఉండాలంటే బాధ్యులైన వారిని ఊరి తీయాలని అప్పుడే వారికి తగిన న్యాయం జరుగుతుందని మద్ది శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు..

## వాలూరి నారాయణ అంతిమయాత్రలో పాల్గొన్న టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



**తిరుమలాయపాలెం, జూలై 22 (మనం న్యూస్ ):** పాలేరు నియోజక వర్గం తిరుమలయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లూరి నారాయణ అంతిమయాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని వారి భౌతిక దేహానికి పూల మాలలు వేసి, నివాళు లు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ పత్తి నాగేశ్వరరావు ఎంపీటీసి పాపా నాయక్ ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ నాయుకులు వీరబాబు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## స్వర్గీయ భూక్యా సాలికి మాధవిరెడ్డి నివాళి



**తిరుమలాయపాలెం జులై 22 (మనం న్యూస్) :** మండలంలోని హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన భూక్యా సాలి (సాలమ్మ ) రెండు రోజుల క్రితం స్వర్గస్థులు అయినారు విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి హైదర్ సాయి పేట వెళ్లి స్వర్గీయ సాలి (సాలమ్మ) కు నివాళులు అరిపించి వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి ని తెలిపారు మాధవీ రెడ్డి గారితో జిల్లా ఎసి సెల్ ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు ఖాదర్, శంకర్, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, కూసుమంచి మండల %ంఎ% సెల్ నాయకుడు ఉల్లోజు తిరుమలేష్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఎల్లావుల రవి తదితరులు ఉన్నారు

## క్రైస్తవులపై దాడులను ఖండిస్తున్నాం



**ఏన్కూరు, జూలై 22(మనం న్యూస్):** మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను మండల పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. శనివారం మండల కేంద్రంలో పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పాస్టర్స్ అధ్యక్షులు పాస్టర్ అద్భుతకుమార్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడిని ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. చర్చిలు తగలబెట్టడం, క్రైస్తవులను కొట్టడం, స్త్రీలను హింసించడం వంటివి జరుగుతున్నాయని అన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మణిపూర్ అల్లర్లను శాంతింప చేయాలని, అందరిని సమానత్వంతో చూడాలని, శాంతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ టి.ఫ్రాన్సిస్, బి. పౌల్, డి. అంద్రేయ, డి. రామ్ కుమార్, బి.అనిల్, ప్రకాష్, రాము, పాల్గొన్నారు.

# దళితులపై ఎస్ఐ వివక్ష

### పోలీస్ స్టేషన్ చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పుకుంటున్న వైనం

### ఫిర్యాదులు ఇచ్చినా మా వద్దకు రాలేదని చెప్తున్నా రక్షకులు

### పోలీస్ స్టేషన్లో పైరవకార్లది పెత్తనం : దళిత సర్పంచ్ భర్త



**తిరుమలాయపాలెం, జులై 22 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలో ఉన్న పోలీస్ స్టేషన్లో అమాయకులకు న్యాయం జరగట్లేదని రక్షణ కావాలని కోరుతూనే రక్షకులే భక్షకుల లాగా మారి ఫిర్యాదు ఇచ్చిన వారిని ఇబ్బందులు పెడుతున్నారు. కొక్కిరేణి గ్రామ సర్పంచ్ గంట నిర్మల,భర్త గంట కృష్ణ, అనే దళితుడు కొక్కిరేణి గ్రామానికి చెందిన ఓ మహిళ కుటుంబ వ్యవహారంలో ఆయన సహకారం కోరగా వారిని తీసుకొని పోలీస్ స్టేషన్ కు వెళ్లగా స్థానిక ఎస్ఐ వరాల శ్రీనివాస్ దళితుడనే భావనతో అతనిపై దురుసుగా ప్రవర్తిస్తూ మీరెందుకు వచ్చారు మీకేం అవసరం స్టేషన్ కి మీరు రావద్దని స్టేషన్ మెట్లు కూడా తాగొద్దని దురుసుగా ప్రవర్తిస్తూ మీరు చెప్పేది వినవలసిన అవసరం నాకు లేదు మీరు మాట్లాడకుండా బయటికి వెళ్లాలని వ్యంగంగా కించపరుస్తూ బయటికి వెళ్ళమన్నారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో గంద కృష్ణ మాట్లాడుతూ గతంలో కూడా స్థానిక ఎస్సై వరాల శ్రీనివాస్ ఇదే విధంగా ప్రవర్తించాడని గతంలో 20 ఏళ్ల నుండి రాజకీయంలో ఉన్నాం కానీ ఇలాంటి ఎస్సైని ఇంతవరకు చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఇలాంటి ఉద్యోగులు ఉంటే ప్రభుత్వానికి మచ్చుతో పాటు ప్రజలకు అన్యాయం తప్పా న్యాయం జరగదని వెంటనే తిరుమలాయపాలెం ఎస్సైని బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్లో ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్ ఐ రాఘువయ్య ఆగడాలకు కూడా అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి ఫిర్యాదులు పోలీస్ స్టేషన్లో ఇచ్చినప్పుడు కనీసం రసీదులు కూడా ఇవ్వక పోగా పత్రికా విలేకరులు అడిగితే మాకు ఫిర్యాదులు ఇవ్వలేదనీ నిర్లక్ష్యపు సమాధానం చెప్తున్నారు కానీ తెల్లవారేసరికి కేసు నమోదు చేశామని చెప్పడం విడ్డూరంగా ఉంది విలేకరులకు మేము ఫిర్యాదు చేశామని చెప్పిన మాకు ఫిర్యాదు ఇవ్వలేదని పోలీసులు చెప్పడం వారి పనితీరుకు అర్థం పడుతుంది రిసెప్షన్ కౌంటర్లో ఫిర్యాదు చేయగానే వెంటనే రసీదు ఇవ్వాల్సిన బాధ్యత స్థానిక పోలీసులపై ఉందని ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ తెలియజేశారు. ఆయన పోలీసులు ఫిర్యాదు దారుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాడని వెంటనే ఎస్సైని మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లో కొందరు సిబ్బంది పనితీరు ప్రవర్తన పట్ల ప్రజలు చీకోట్టుకుంటున్నారు రక్షించే వారే ఇలా ఉంటే రక్షణ ఎక్కడ దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎన్నో దొంగతనాలు జరిగిన ఒక కేసు కూడా చేదించలేకపోయారు పోలీస్ స్టేషన్ కు కోతవేటు దూరంలో ఉన్న డిసిసి బ్యాంకులో వరుస దొంగతనాలు జరిగిన పోలీసులు దొంగలను గుర్తించలేకపోగా బ్యాంకు వారికి కిటికీలకు దర్వాజలకు గోడలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులే సూచించడం హాస్యాస్పదం అంటే వారి పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది గతంలో ఉన్న ఎస్సైలు ప్రతి గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించే వారు ప్రస్తుత ఎస్సై గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించకపోవడం వల్ల ఘర్షణలు దొంగతనాలు అసంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని యువత మద్యానికి గంజాయికి అక్రమ రేషన్ బియ్యం నాటు సారా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా పోలీసులు నిమ్మకు నిలెత్తినట్లుగా ప్రవర్తిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**వచ్చినప్పటి నుంచి అదే ప్రవర్తన... దళితులంటే చులకనా?**



తిరుమలాయపాలెంలో విధులు కొనసాగించడానికి వచ్చిన ఎస్ ఐ వరాల శ్రీనివాస్ పనితీరు ముందు నుండి గమనిస్తూ ఉన్నాం ఆయన ప్రవర్తన మార్చుకోవాలి దళితులను చిన్నచూపు చూడటం మంచిది కాదన్నారు విచారణ జరుపకుండానే మీపై కేసులు మోపుతున్నామని దళితులను అనేకసార్లు బెదిరించినప్పటికీ మేము అనేక విషయాలలో మౌనం ప్రదశించాం దాన్ని వారు చులకనగా చూస్తే అది వారి పొరపాటే ఇప్పటికైనా వారి పనితీరు మార్చుకుంటే రానున్న రోజుల్లో పరిస్థితులు తార్ మార్ అవుతాయని టిఆర్ఎస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శి పోలే పొంగు వెంకన్న ,హెచ్చరించారు.

## కాంతమ్మకు నివాళులర్పించిన యూనిటీ ఆఫ్ మాల నాయకులు



**తిరుమలాయపాలెం,జులై 22 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం పరిధిలోని మాదిరిపురం గ్రామ వాస్తవ్యులు పట్ల కాంతమ్మ 96 సంవత్సరాల వయసుగల వృద్ధురాలు మరణించినందు గాను శనివారం ఉదయం జరుగు తున్న అంత్య క్రియలలో యూనిటీ ఆఫ్ మాల తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు గుజ్జ రామకృష్ణ ఆధ్వర్యంలో యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కందుల.ఉపేందర్, గుమ్మడి.కనకరాజు, ఖమ్మం కార్పొరేషన్ 43వ డివిజన్ కార్పొరేటర్ బి, జి, క్లెమెంట్ స్టీరింగ్ కమిటీ సభ్యులు చిలకబత్తిని.కనకయ్య కామల్ల కనక రత్నం తదితరులు పాల్గొని పట్ల కాంతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా బి జి క్లెమెంట్ , మాట్లాడుతూ కాంతమ్మ కుమారుడైన పట్ల ప్రభాకర్ యూనిటీ ఆఫ్ మాల తిరణాయపాలెం మండల నాయకులుగా అనేక సేవలు చేస్తున్నారని, మాలల ఐక్యత అభివృద్ధి కోసం జరిగే ప్రతి కార్యక్రమంలో నిరంతరం పాల్గొంటూ మాల జాతి కోసం శ్రమ పడుతూ పని చేస్తున్నారని క్లెమెంట్ అన్నారు.



## మానవ హక్కులపై అవగాహన సదస్సు

**ఎర్రుపాలెం,జూలై22(మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలంలో వెలుగు సమైక్య కార్యాలయం నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మధిర డివిజన్ అధ్యక్షులు కోట వెంకట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, ఫౌండర్ బొడ్డపాటి దాసు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు రుక్మిణి, ఎం. యశోద, మంచు కిరణ్, పార్వతి, ఎస్తెరి, రామకృష్ణ , కుంచం కృష్ణారావు, తదితరులు పాల్గొని మానవ హక్కులు, వినియోగదారుల హక్కుల, సమాచార హక్కుల, పరిరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఏర్రుపాలెం ఏపిఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే చట్టాలపై అవగాహన కల్పించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారిని అభినందించారు.

# మామునూరు విద్యుత్ ట్రాన్స్ ఫారం సమస్య పరిష్కారం దిశగా అధికారులు..

**ఎర్రుపాలెం, జూలై 22(మనం న్యూస్):** మండల పరిధిలోని మామునూరు లో గొల్లపూడి నాగమ్మ , కొందరు రైతులకు 2015 సంవత్సరంలో (ఐ జే పి) ఇందిరా జల ప్రభ స్కీం ద్వారా 25 కే.వి ట్రాన్స్ఫారాన్ని రైతులకు మంజూరు చేశారు. ఈ స్క్రీన్ ద్వారా ఆరు గురు రైతులు వారికి సంబంధించిన భూమి పాసు పుస్తకాలతో దరఖాస్తు చేసుకున్న తర్వాత, 25 కే.వి ట్రాన్స్ఫర్, మంజూరు కాబడిన తర్వాత , రైతులు డీడీలు తీసుకొని, విద్యుత్ అధికారులకు కొందరికి వ్యవసాయ మోటార్ కనెక్షన్ ఇచ్చినారు. ఆ తర్వాత మామునూరు గ్రామానికి చెందిన ఒక రైతు డిడి తీసుకున్నాడు . అధికారులు ఆ రైతుకు అదే ట్రాన్స్ఫారానికి కనెక్షన్ ఇవ్వటంతో అక్కడ సమస్య తలెత్తింది, రైతులు 25 కేవీ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం డి ఈ అనురాధ ఆధ్వర్యంలో రైతును పిలిపించి అదే, గ్రామానికి చెందిన రైతుకి వేరే ట్రాన్స్ఫారం నుండి కనెక్షన్ ఇస్తామని డి ఈ అనురాధ రైతులకు చెప్పారు. దీంతో సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నారు. ఏఈ



శ్రీనివాసరావు, ఎస్ఐ సురేష్ , గ్రామ సర్పంచి మారాబత్తుల మోహన్ రావు, గంగారపు రాధిక కృష్ణారావు. , రైతులు కోట రవి కుమార్ ,గొల్లపూడి నాగమ్మ, కోట జమలమ్మ , నాగరత్నం , ఖమ్మం ఎస్సీ ఎస్టీ నాయకులు వీరభద్రం, డి.శ్రీనివాసరావు, కె. ప్రభాకర్, చింతపల్లి వెంకటేశ్వర్లు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జానకిపురం గ్రామంలో విజయవంతమైన హెల్త్ క్యాంప్

**బోనకల్, జూలై 22(మనం న్యూస్) :** బోనకల్ మండలం జానకిపురం గ్రామపంచాయతీ ఆఫీస్ నందు శనివారం సి ఎస్ సి ,గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన (కామన్ సర్వీస్ సెంటర్) వారి హెల్త్ క్యాంప్ విజయవంతమైంది. గత ఐదు



రోజుల నుండి బోనకల్ మండలంలో లేబర్ డిపార్ట్మెంట్ ఇచ్చిన గుర్తింపు కార్డు ఉండి, 18 నుండి 60 సంవత్సరాల లోపు వారికి 50 రకాల వ్యాధులకు సంబంధించి సిఎస్సిహెల్త్ క్యాంప్ ఖమ్మం వారు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. మొదట బోనకల్ మండల కేంద్రంలో, పెద్ద బీరవెల్లి గ్రామంలో,ఈరోజు జానకిపురం, నారాయణపురం,చిన్న బీరవెల్లి గ్రామాలకు సంబంధించిన లేబర్ కార్డు హోల్డర్స్ కి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు లేబర్ కార్డు ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు చేస్తున్నామని,ఈ వైద్య పరీక్షలు ప్రవేట్ ల్యాబ్స్లో చేయించుకోవాలంటే దాదాపు పదివేల దాకా ఖర్చు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ మదర్ సాహెబ్, నాయకులు వీరబాబు, కోటేశ్వరరావు, ఏసోబు, ఉప్పర శ్రీను,టిఆర్ఎస్ నాయకులు చంద్రం,%ణతీ% సాయి కిరన్ పాల్గొన్నారు.



## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

**మధిర,జూలై22(మనం న్యూస్):**మధిర పట్టణం లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంగం లో ప్రతి శనివారం అ న్న గోవిందం కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నదానం దాతలు నలజాల వెంకటకృష్ణ రావు ధర్మపత్ని వీర వెంకటలక్ష్మి, కీర్తిశేషులు ముడుంబసంపత్ కుమారాచార్యులు, దాచేపల్లి రాము ధర్మపత్ని నాగమణి, బవిరిసెట్టీ రవికుమార్ ధర్మపత్ని లక్ష్మి, అలేఖ్య వారిఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు ,సైబర్ క్రైమ్ పై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### ట్రైన్ ఐపిఎస్ అధికారి అవినాష్ కుమార్

**మధిర,జూలై22(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు నందుగల ముస్లిం మైనార్టీ కాలేజీలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్స్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి ప్రచారం మాధ్యమాలలో ఫేక్ వార్తలపై అవగాహన, సైబర్ క్రైమ్ లో భాగంగా నేరగాళ్లు ఓటిపిలను అడిగితే ఎవరికి తెలియజేయవద్దని ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోర్టు సిబ్బంది, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## మతోన్మాద బిజెపిని గద్దె దింపటమే కమ్యూనిస్టులు లక్ష్యం

**తిరుమలాయపాలెం, జూలై 22 (మనం న్యూస్) :** మండలంలోని వెదుళ్ళచెరువు గ్రామంలో సిపిఎం పార్టీ బృందం ఇంటింటి ప్రచారం కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించినారు ఈ ఒక్క కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగటి సురేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎన్నికల వాతావరణ వీడెక్కుతుందని అన్నారు పాలేరులో సిపిఎంపార్టీ అభ్యర్థి పోటీ చేయడం గ్యారంటీ అని పార్టీ గెలిచిన తర్వాత సమస్యలన్నీ తీరుతాయని అన్నారు దేశంలో బిజెపి ప్రభుత్వం మతతత్వాన్ని రెచ్చగొడుతూ ఆర్ఎస్ఎస్ ని పెంచి పోషిస్తున్నారు దానికి ఉదాహరణ మణిపూర్ ఘటన దేశంలో ఉన్న మైనార్టీ క్రిస్టియన్ల పై దాడులే మణిపూర్ లో హింస కండ అమానియా ఘటనలపై ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని నిరసిస్తూ నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు వేగినాటి వెంకట్రావు శాఖ కార్యదర్శి పులకాని వెంకట నరసయ్య సాలె రాము పులకాని వేణు ఎడ్ల ఉమేష్ రఘు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు



## సిఐగా పదోన్నతి పొందిన సతీష్ కుమార్ కు ఘనసన్మానం

**మధిర, జులై 22 ( మనం న్యూస్):** మధిర టౌన్ ఎస్ఐగా మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఎన్నో కేసులను తనదైన స్టైల్ లో పరిష్కరించి ఎంతోమంది పోలీస్ కు ఆదర్శంగా నిలుస్తూ మధిర పట్టణ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని విస్తరింపజేశారు ఎస్ఐ సతీష్ కుమార్ కు శుక్రవారం ఎస్పై నుండి సీఐగా పదోన్నతి పొందిన సందర్భంగా శనివారం మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించిన, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మధిర మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమణ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల సెక్రెటరీ, మాటూరు మాజీ సర్పంచ్ కొంగల ప్రసాద్ మరియు కాంగ్రెస్ నాయకులు పుట్టా పుల్లారావు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**మధిర,జూలై22(మనం న్యూస్):** మధిర పట్టణంలోని బంజారా కాలనీకి చెందిన సంపసాల నరేష్ (34) శనివారం తన ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుడు తన అత్తగారి ఇంటి వద్ద నుండి శుక్రవారం సాయంత్రం తన సొంత ఇంటికి వచ్చి శని వారం తన ఇంటిలో ఉరివేసుకొని మృతి చెందాడు.ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుడు కులాంతర వివాహం చేసుకొని కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఈ సంఘటన పై కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వగా వెంటనే పోలీసులు హుటాహుటిగా చేరుకొని మృతుని పోస్టుమార్టం నిమిత్తము ప్రభుత్వాసుపత్రికి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బొడ్డు రామాంజి రెడ్డిని పరామర్శించిన ఎంపీ కవిత

**బూర్గంపహాడ్ జూలై 22 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొడ్డు రామాంజి రెడ్డి మే నెల 11వ తేదీన ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కింద పడి గాయాలవడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన... ఎంపీ శ్రీమతి మాలోత్ కవిత స్థానిక సర్పంచ్ సోంపాక నాగమణి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు కామిరెడ్డి రామకొండా రెడ్డి, పినపాక పట్టినగర్ మాజీ ఎంపీటీసీ తోటమల్ల సరితా,పోతిరెడ్డి గోవిందా రెడ్డి పాల్గొన్నారు

## పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన భువనేశ్వర్ రాజు

**ఏన్కూరు, జూలై 22(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాచారం దేవస్థాన మాజీ చైర్మన్ దళపతి భువనేశ్వర్ రాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భువనేశ్వర్ రాజు పొంగులేటిని శాలువా కప్పి సన్మానించారు. అనంతరం తాను



మండల వ్యాప్తంగా చేపట్టబోయే పాదయాత్రను పొంగులేటి దృష్టికి తీసుకువచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పొంగులేటి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గిద్దగిరి సత్యనారాయణ, ఇళ్ళ కృష్ణయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంతమహేశ్వర స్వామి గుడికి రాయల రూ.లక్ష విరాళం

**నేలకొండపల్లి జూలై 22 (మనం న్యూస్):** నేలకొండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంతమహేశ్వర స్వామి ఆలయానికి లిటీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు 1,00,000 రూపాయలు విరాళంగా ఆలయ



నిర్మాణ కమిటీ సభ్యులుకు అందచేశారు.ఈ కార్యక్రమంలో కాసాని సత్యనారాయణ,కాసాని లింగయ్య,బోయినపల్లి శ్రీను, జెర్రిపోతుల అంజని,మేకపోతుల సురేష్,యడవల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్.. నీ దొంగ దీక్షలతో తెలంగాణ రాలా..

**గీఅమరవీరుల త్యాగాలతో తెలంగాణ వచ్చింది**

**కాంగ్రెస్ పార్టీ ప్రచారకు చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**సోనియా గాంధీకి కానుకగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి**

**రాష్ట్ర దొర కెసిఆర్ ను , సత్తుపల్లి దొర సండ్ర ను సాగనంపుతాం**

**రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావటం ఏకైక లక్ష్యం**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్**

**ప్రతి నాయకుడు కార్యకర్త శ్రీనన్న అభిమానులు కలిసిమెలిసి కాంగ్రెస్ పార్టీ అధికార దిశ లక్ష్యంగా పనిచేయాలి**



**సత్తుపల్లి జూలై 22(మనం న్యూస్):** కెసిఆర్ నీ దొంగ దీక్షల వలన తెలంగాణ రాష్ట్రం రాలేదు అమరవీరుల త్యాగాల వలన రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీని సోనియా గాంధీని మరిచి కాంగ్రెస్ పార్టీ పై విమర్శ చేయటం సిగ్గుచేటు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన చేరికల సమావేశంలో, ముందుగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన పొందులేటి, పార్టీ నాయకులు,ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ డిసిసిబి చైర్మన్ విజయబాబు, టీపీసీసీ ప్రచార కార్యదర్శి కోటూరు మానవతారాయ్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, పాల్గొని మాట్లాడారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో కొందరు డబ్బు , అధికారం మదంతో మాట్లాడుతున్నారని, తెలంగాణలో రాష్ట్రంలో కెసిఆర్ దొరల వ్యవహరిస్తుంటే సత్తుపల్లిలో సండ్ర దొరల వ్యవహరిస్తున్నారని, ఇద్దరు దొర లును రాబోయే 60 రోజుల్లో ఇంటికి పంపుతామని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పాలనలో అవినీతితో సంపాదించిన సొమ్ముతో రాష్ట్ర ప్రధాని బిజెపి పార్టీకి ఎన్నికల ఖర్చులు బీఆర్ఎస్ పార్టీ భరిస్తుందని కేసీఆర్ వాగ్దానం చేయటం తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అవినీతి పాలనకు నిదర్శనం అన్నారు, దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం లక్ష్యంగా పనిచేయాలి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ప్రతి పేదవాడి ఇంటి





నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు, నాలుగు వేల రూపాయలు పింఛన్, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, స్వచ్ఛమైన నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్తుతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలపరుస్తుందని, ప్రజా ప్రతినిధులు, ప్రతి కార్యకర్త నాయకులతో కలిసిమెలిసి సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయబాబు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే సత్తుపల్లి కి రాకముందు ఆయన స్థితిగతులు సత్తుపల్లి కి వచ్చిన తర్వాత ఇప్పుడు ఆయన స్థితిగతులు బేజారు వేసుకోవాలని, రాబోయే వంద రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజలు బుద్ధి చెప్తారని సత్తుపల్లి నుంచి అది ప్రారంభమవుతుందని, ప్రతి కార్యకర్త నాయకుడు ప్రజా ఆకాంక్ష మేరకే కలిసికట్టుగా పనిచేసి జిల్లాలో ప్రతికి పది సీట్లు సాధించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో తాగుబోతుల పాలన నడుస్తుందని, రేపు రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని ఆయన జోష్యం చెప్పారు, రాష్ట్రం తో పాటు జిల్లాలో పదికి పది సీట్లు సాధించి రాహుల్ సోనియా గాంధీకి కానుకగా ఇయ్యాలన్నారు, గ్రామాల్లో చిన్నచిన్న విభేదాలు వీడి కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసే పార్టీని ప్రజాదారణ వైపు నడిపించాలని ఈ సందర్భంగా కోరారు, కొండూరు సుధాకర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ తప్పుడు కేసులు బనాయించి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు వేధింపులకు గురిచేస్తుందని ప్రజలు రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబుతారని, ఆయన అన్నారు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ, సింగరేణిలో స్థానిక ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతున్నాడని, మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి పనులు కాంట్రాక్టులు స్థానికులకు ఇవ్వకుండా కమిషన్ల కోసం పక్క రాష్ట్రం కాంట్రాక్టులతో కుమ్మక్కై కమిషన్లు తీసుకుంటున్న సండ్ర వెంకట వీరయ్య కాదు కమిషన్ల వీరయ్యని హేళన చేశారు, సత్తుపల్లి మున్సిపాలిటీలో అవినీతిమయమైందని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమించి అవినీతి పాలనను గద్దె దింపుతామన్నారు, అనంతరం స్థానిక నాయకులు శ్రీనివాసరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా ముగ్గురు వార్డు కౌన్సిలర్లతోపాటు, మాజీ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,18 వార్డ్ కౌన్సిలర్ గ్యాండ్ మౌలాలి, మందపాటి పద్మజ్యోతి, రవీందర్ రెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడతనేని అప్పారావు, కాపా సుధాకర్, అడపా చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు సాల్మన్ రాజ్, అప్పారావు, శివ వేణు, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,....



## సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు సిసి రోడ్డు మంజూరు

**సత్తుపల్లి జూలై 22(మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలర్ఖుర్ఖు ఆవరణ లో మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలంలో రోడ్డు మొత్తం చిత్తడిగా మారుతోంది. దీంతో విద్యార్థినులు ఆ రోడ్డులో కాలేజీకి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతోఈ కాలేజీకి సిసి రోడ్డు మంజూరు చేయించారు.అట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాగా సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె సుజాత నిర్మాణ పనులను పరిశీలించితగిన సూచనలు సలహాలు ఇచ్చారు. సీసీ రోడ్డు మంజూరు చేసినందుకు కాలేజ్ యాజమాన్యం, విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు.....

## పంచాయతీ కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం





**దమ్మపేట, జూలై 22(మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికులు గత 17 రోజులుగా వారి హక్కులు సాధించుకొనుటకు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకుంటుందని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు పేర్కొన్నారు. ఓ వైపు జోరు వర్షాలలో పారిశుధ్య సమస్యలతో ప్రజలు అంటువ్యాధులు గురవుతున్నా రని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వం పంచాయతీ కార్మికులేగా సమ్మె చేసేది ప్రజలు కాదుగా అనే ధోరణిలో ఉన్నది పంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మెకు ప్రజలకు దగ్గర సంబంధాలు ఉన్నాయని కార్మికులు పనిచేయకుండా మానేస్తే ప్రజలు అంటువ్యాధులకి సోకే ప్రమాదం ఉందని, వెంటనే సమ్మెను విరమింపచేయాలనానరు. ఈనెల 27వ తారీఖున అన్ని గ్రామ పంచాయతీలు వ్యాప్తంగా కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు ఈ రోజున పంచాయతీ కార్మికులకు నూట ఇరవై మందికి భోజన వసతులు కల్పించిన తోట నాగముత్యం వారి సతీమణికి గ్రామపంచాయతీ కార్మికులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ పెంకి ప్రభాకర్ గొర్రెపాటి బసవయ్య ఉదయ్ నాగార్జున సహదేవుడు చిన్న అన్నవరం సింగ్ తిరుమల రాంబాబు వెంకటేశ్వరరావు మోహనరావు గంగాధర్ రాఘవులు నర్సమ్మ జ్యోతి 31 గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లో చేరిన దమ్మపేట మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్



**దమ్మపేట, జూలై 22(మనం న్యూస్) :** దమ్మపేట మాజీ సర్పంచ్ ఆంగోతు బాలాజీ నాయక్ పొంగు లేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన వ మా ట్లా డ ు తూ శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో జిల్లాలో రాష్ట్రంలో పార్టీ మరింత బలపడిందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. దమ్మపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని నాయకులందరూ ఏకతాటిపై నిలిచి పని చేయాలని కోరారు.

## మణిపూర్ ఘటనను ఖండించండి

### పి ఓ డబ్ల్యు, రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, ఎదలపల్లి సావిత్రి

**ఇల్లందు జులై 22 (మనం న్యూస్):** ఇల్లందు పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం గోవింద్ సెంటర్ లో మణిపూర్ మహిళల ను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడి చేసిన నేరస్తుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, లైంగిక దాడి చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని మణిపూర్ లో అల్లర్లను నియంత్రించేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, యదళ్ళపల్లి సావిత్రి,పివైఎల్ ఇల్లందు మండల కార్యదర్శి గంగాధర భాస్కర్ కోరారు. దాడి చేసిన నేరస్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కార్యదర్శి యాకూబ్ షావలి, పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు రేసు సరిత, కోరం ముత్తక్క, గుగులోత్ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు....

## మణిపూర్ బాధ్యులను శిక్షించండి

**ఇల్లందు జులై 22 (మనం న్యూస్):** ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో శనివారం సిపిఐ ఎంఎల్ ప్రజాపంద కొమరారం గ్రామ కార్యదర్శి వాంకుడు శంకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాయకులు నాయిని రాజు ఖాన్ పార్టీ పృద్విలు పాల్గొని



మాట్లాడుతూ మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, లైంగిక దాడి చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని, మణిపూర్ లో అల్లర్లను నియంత్రించేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు నాయిని రాజు, కొమరారం ఎంపీటీసీ అజ్మీరబిచ్చ కోర్టును కోరారు. మణిపూర్ ఘటనపై ప్పటివరకు ముఖ్యమంత్రి,ప్రధాన మంత్రులు కనీసం నోరు మెదపడం లేదని ఆదివాసి తెగకు చెందిన రాష్ట్రపతి మహిళా గా ఉండి కనీసం మాట్లాడకపోవడం బాధాకరమని అన్నారు. మణిపూర్ కాంగ్‌ఫోక్సీలో మహిళలపై అమానుష కాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాపంద ప్రాంతీయ కమిటీ నాయకులు ఎలుగు శాంతారావు, ఇస్లావత్ కోటేష్, చొప్పదండి రాములు కాంపాటి ప్రసాద్ తన కం సత్యం అలవాల కోటేష్ కుంజ సమ్మయ్య జాన్ బాబు పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు ఎదలపల్లి సావిత్రి కోరం ముత్తక్క, బాదావత్ సాల్కి బుర్రి పద్మ గూగుల్ కమల పి వై ఎల్ జిల్లా నాయకులు దేవా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటన చేస్తూ పంచాయతీ కార్మికుల నిరసన

**ఆళ్లపల్లి జూలై 22(మనం న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మె 17వ రోజుకు చేరిన సందర్భంగా శనివారం మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులు భిక్షాటన చేస్తూ వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. గడిచిన సంవత్సరాలు చాలీచాలని



జీతాలతో ఏదోలా కుటుంబ పోషణ సాగించామని, ప్రస్తుత పరిస్థితిలలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి జీతాలను పెంచుతూ గ్రామపంచాయతీ కార్మికులను ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి ఒక్క గ్రామపంచాయతీ కార్మికునికి ఇన్సూరెన్స్ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరమ ప్రభుదాస్, కన్నయ్య, అనసూయ, సువార్త, చలపతి, సమ్మయ్య, నరసయ్య, రామ్మూర్తి, కృష్ణ, రాంబాబు, అశోకు, ప్రవీణ్ ,ఎల్లయ్య, ముసలయ్య, ప్రమీల, కుమారి, చంద్రబాబు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు,

## మణిపూర్ ఘటనను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

**ఇల్లందు జూలై 22 (మనం న్యూస్)** ఇల్లందు పాత బస్టాండ్ లో శనివారం అఖిల పక్షం ఆధ్వర్యంలో మణిపూర్లో మహిళపై జరిగిన అమానీయ సంఘటనలు నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అవునూరి



మధు మాట్లాడుతూమణిపూర్ లో మహిళలపై జరిగిన అమానవీయ సంఘటనను తీవ్రంగా కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వికృత చర్యలకు పాల్పడిన అగంతకులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కఠినంగా శిక్ష పడే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోది చర్య తీసుకోని బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు దేవరకొండ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, వివిధ పార్టీల నాయకులు తుపాకుల నాగేశ్వరావు, ఎస్.ఏ. నబి, నాయిని రాజు, బుర్ర వెంకన్న, డి.ప్రసాద్, బానోతు రామ్సింగ్, పొడుగు నరసింహారావు, చింత ఉదయ్, ఎట్టి నరసింహారావు, రామచందర్ సర్పంచులు మోకాళ్ళ కృష్ణ, సంతు, సరోజినీ పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా సివిల్ ఎస్ఐలు బదిలీలు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 22 (మనంప్రతినిధి) :** నాల్గవ జోన్ లో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా సివిల్ ఎస్సైలు బదిలీలు జరిగాయి. మణుగూరు ఒకటవ ఎస్సై గా పనిచేస్తున్న ఈ రాజ్ కుమార్ బూర్గంపాడు పీఎస్ కు, బూర్గంపాడు ఎస్ఐ పి సంతోష్ లక్ష్మీదేవిపల్లి పిఎస్ కు, పాల్వంచ టౌన్



ఎస్ఐ గా పనిచేస్తున్న కే నరేష్ కొత్తగూడెం ట్రాఫిక్ పిఎస్ కు, పాల్వంచ రూరల్ ఎస్సైగా పనిచేస్తున్న ఎం శ్రీనివాస్ భద్రాచలం ట్రాఫిక్ పిఎస్ కు, పాల్వంచ టౌన్ రెండవ ఎస్ఐగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ చుంచుపల్లి పిఎస్ కు, లక్ష్మీదేవి పల్లి ఎస్ఐగా పనిచేస్తున్న జే ప్రవీణ్ కొత్తగూడెం సిసిఎస్ కు, చుంచుపల్లి ఎస్సైగా పనిచేస్తున్న కే సుమన్ సిసిఎస్ కొత్తగూడెంకు, కొత్తగూడెం వీఆర్లో ఉన్న ఎస్ శ్రీను మణుగూరు ఒకటవ ఎస్సైగా, బూర్గంపాడు ఎస్సైగా పనిచేస్తున్న బి శ్రీనివాస్ కొత్తగూడెం వన్ టౌన్ ఒకటవ ఎస్సైగా, సుజాతనగర్ ఎస్సైగా పనిచేస్తున్న పి తిరుపతిరావు, అశ్వాపురం పిఎస్ రెండవ ఎస్సైగా, మణుగూరు ఎస్సైగా పనిచేస్తున్న బి పురుషోత్తం జూలూరుపాడు ఎస్సైగా, కొత్తగూడెం ఏఎన్ఎస్ విభాగంలో ఎస్సైగా పనిచేస్తున్న పి శ్రీకాంత్ భద్రాచలం టౌన్ పిఎస్ కు, అశ్వరావుపేట ఎస్సైగా పనిచేస్తున్న బి రాజేష్ కుమార్ మణుగూరు పిఎస్ రెండవ ఎస్సైగా, దుమ్ముగూడెం పిఎస్ నుండి అటాచ్డ్ గా ఉన్న ఎస్సై ఎం రవికుమార్ దమ్మపేట ఎస్సైగా, కొత్తగూడెం వీఆర్ నుండి ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ అటాచ్డ్ గా ఉన్న ఎస్ఐ ఈ నాగభిక్షం బూర్గంపాడు పీఎస్ రెండవ ఎస్ఐగా, మణుగూరు ఐటీ కోర్ టీం అటాచ్డ్ గా ఉన్న జై కార్తీక్ పాల్వంచ రూరల్ ఎస్సైగా, కొత్తగూడెం వన్ టౌన్ నుండి దుమ్ముగూడెం అటాచ్డ్ గా ఉన్న ఎస్సై ఆర్ నర్సిరెడ్డి దుమ్ముగూడెం ఒకటవ ఎస్సైగా, జూలూరుపాడు ఎస్ఐగా ఉన్న పి గణేష్ సిసిఎస్ కొత్తగూడెంకు, కరకగూడెం పిఎస్ నుండి కొత్తగూడెం విఆర్ అటాచ్డ్ గా ఉన్న ఐ జీవన్రాజు కొత్తగూడెం 3 టౌన్ ఒకటవ ఎస్సైగా, కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ఐ గా ఉన్న ఎం సోమేశ్వర్ సుజాతనగర్ ఎస్సైగా, కొమరారం ఎస్సైగా ఉన్న పి శివరామకృష్ణ అశ్వరావుపేట రెండవ ఎస్ఐగా, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ గా ఉన్న పీవీఎంరావు భద్రాచలం టౌన్ రెండవ ఎస్ఐగా, చంద్రుగొండ ఎస్సైగా ఉన్న జి విజయలక్ష్మి ఇల్లందు రెండవ ఎస్సైగా, కొత్తగూడెం వీఆర్ నుండి కెసిఆర్ అటాచ్డ్ గా ఉన్న డి విజయ కుమారి కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ఐగా, కొత్తగూడెం వన్ టౌన్ ఎస్ఐగా ఉన్న జి విజయ భద్రాచలం టౌన్ ఎస్ఐగా, భద్రాచలం టౌన్ పిఎస్ నుండి ఏ హెచ్ టి యు అటాచ్డ్ గా ఉన్న ఎం శ్రవణ్ కుమార్ కొత్తగూడెం విఆర్ కు, కొత్తగూడెం విఆర్ నుండి అటాచ్డ్ కరకగూడెంకు ఉన్న ఎస్సై ఎన్ రాజారాం కరకగూడెంకు, ఎస్సై మాచినేని రవి చండుగొండ పీఎస్ కు, ఎస్ఐ బాణాల రాము పాల్వంచ టౌన్ పిఎస్ కు, ఎస్సై గంజి స్వప్న కొత్తగూడెం విఆర్ కు, ఎస్సై బి గిరిధర్ రెడ్డి కొమరారం పీఎస్ కు, ఎస్సై సోమ సతీష్ కుమార్ ఎల్లందు ఒకటవ ఎస్సైగా, ఎస్ ఐ డి రాఘవయ్య పాల్వంచ టౌన్ పిఎస్ రెండవ ఎస్ ఐ గా, ఇల్లందు ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం సిసిఎస్ కు, అశ్వరావుపేట పిఎస్ రెండవ ఎస్సైగా ఉన్న ఎస్ కే రఫీ సిసిఎస్ కొత్తగూడెంకు బదిలీ అయ్యారు. జిల్లాలో చాలా కాలం తర్వాత ఇంత భారీగా ఎస్ఐలు బదిలీలు జరిగాయి.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసిన వనమా

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 22 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి వనులకు కావలసిన నిధుల గురించి సీఎం కేసీఆర్ తో శనివారం ఎమ్మెల్యే వనమా సమావేశమయ్యారు. కొత్తగూడెంలోని ఎస్ ఆర్ టినగర్ , వనమా నగర్, మాయాబజార్ లో నివసిస్తున్న స్థానికులకు ఇల్లు కట్టుకోవడానికి సింగరేణి స్థలం కేటాయించాలని వనమా సీఎం కేసీఆర్ ను కోరారు. వెంటనే



సింగరేణి సిఎండిని స్థలం కేటాయించాలని సీఎం కేసీఆర్ ఆదేశించినట్లు ఎంఎల్ఏ వనమా తెలిపారు. కొత్తగూడెంలోని జర్నలిస్టు ఇళ్ల స్థలాల సమస్యలపై సిఎం కెసిఆర్ కు ఎంఎల్ఏ వనమా విన్నవించారు. ఎమ్మెల్యే వనమా విన్నపంపై స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని సీఎం కేసీఆర్ సీఎంఓ అధికారులను ఆదేశించినట్లు ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ గ్రామపంచాయతీలోని వేపలగడ్డ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ చేయాలని సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే వనమా విజ్ఞప్తి చేశారు . ఎమ్మెల్యే వనమా విజ్ఞప్తిపై స్పందించి త్వరలో జరగబోవు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి, ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు చేయాలని సిఎస్ శాంత కుమారి నీ సీఎం కేసీఆర్ ఆదేశించినట్లు వనమా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లోని అభివృద్ధి పనులకు స్పెషల్ గ్రాంట్ నిధులు కేటాయించాలని వనమా సీఎం కేసీఆర్ ని కోరిన వెంటనే వనమా విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి అక్కడే ఉన్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వెంటనే నిధులు కేటాయించాలని కేసీఆర్ ఆదేశించినట్లు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా ఐయాం విత్ యు గో ఎ హెడ్ అని ఎమ్మెల్యే వనమాకు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పోడు భూముల పట్టాలు గిరిజన-గిరిజనేతరుల మధ్య సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం

**ఇల్లందు జూలై 22 (మనం న్యూస్)** ఇల్లందు పాత బస్టాండ్ అయిత కాంప్లెక్స్ లో శనివారం అఖిల పక్ష సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ సమావేశం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఏ.నభీ, సిపిఐ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి నాయిని రాజు, న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం జిల్లా నాయకులు యదల్లపల్లి సత్యం, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ముద్రగడ వంశీ, వైయస్ఆర్టిపి నాయకులు రాములు, పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇస్తామన్న ప్రభుత్వం కేవలం నాలుగు లక్షల పట్టాలు మాత్రమే ఇచ్చి ఏడు లక్షలు నిలుపుదల చేసిందని అన్నారు. ఇందులో గిరిజనులు, ఆదివాసీలు కూడా ఉన్నారన్నారు. బీసీలకు ఎస్సీలకు ఇతర కులాలకు వలస ఆదివాసులకు పూర్తిగా పట్టాలు ఇవ్వలేదన్నారు. వాస్తవంగా అడవి హక్కుల చట్టం ప్రకారం వీరికి కూడా పట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే రెండు వర్గాల మధ్య వైరుధ్యం సృష్టించడానికి ఈ పట్టాలను ఇవ్వలేదని విమర్శించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం



అందరికీ పోడు భూములు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం కొన్ని తీర్మానాలు చేసింది. అడవి హక్కుల చట్టాల ప్రకారం పోడు సాగుదారులకు పట్టాలి ఇవ్వాలి, గిరిజన చట్టాలను రక్షించుకోవాలి, పోడు సాగుదారుల పైన కేసులు ఎత్తివేయాలి. చట్టవిరుద్ధంగా అక్రమంగా ఆక్రమించుకున్న పోడు భూములను తిరిగి రైతులకు ఇవ్వాలి. రైతుబంధు ప్రవేశపెట్టినప్పటి నుండి ఇప్పటివరకు పోడు సాగుదారులకు రైతుబంధు వర్తింపజేయాలి దీనికై అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలి తప్ప వేరువేరుగా ఉద్యమాలు చేస్తే ఈ సమస్యను పరిష్కరించలేమని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది.ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, కుల సంఘాల నాయకులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నుండి కాంగ్రెస్ లోకి చీమలమర్రి మురళీ కృష్ణ

**నమ్మిన సిద్దాంతం కోసం నిబద్దతతో పనిచేసా...**
**ఏనాడూ పార్టీకి నష్టం కలిగించలేదు.**
**పార్టీలోని వ్యక్తుల విధానాలు నచ్చకనే బయటకు వచ్చా**
**తప్పుడు ఆరోపనలు మానుకోవాలి**



**చర్ల జులై 22 (మనం న్యూస్) :** నా ఇరవై రెండేళ్ల రాజకీయ చరిత్రలో నమ్మిన సిద్ధాంతం కోసం నిబద్దతో పనిచేసానే తప్పా ఏనాడు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాటుపడలేదని నా రాజకీయ ప్రస్థానం మెదట కాంగ్రెస్ లో చేరి జలగం ప్రసాదరావు శిష్యుడిగా ఉన్నాను.తర్వాత కమ్యునీస్ట్ పార్టీ ఆఫ్ (మార్క్సిజం) సిపిఎం పార్టీ సిద్దాంతాలు విధానాల పట్ల ఆకర్షితుడునై పార్టీలో చేరడం జరిగిందని సిపిఎం పార్టీ మాజీ డివిజన్ నాయకుడు చీమలమర్రి మరళీ కృష్ణ అన్నారు.ఈ మేరకు ఆయన శనివరం పత్రికలకు లేఖ విడుదల చేసారు.మొదట డివైఎఫ్ఐ మండల కార్యదర్శిగా భాద్యతలు స్వీకరించి భాద్యతాయుతంగా పనిచేసానని తన పని విధానాన్ని గుర్తించి మండల కమిటీ లో ఆనాడు స్ధానం కల్పించారని తర్వాత మండల కార్యదర్శిగా రెండేళ్లు పని చేసి పార్టీ అభివృద్ధి కి ఎంతో దోహదపడ్డానని అనాడు దివంగత ఎంఎల్ ఏ సున్నం రాజయ్య రెండు సార్లు ఎంఎల్ ఏ గా గెలుపొందడంలో తన పాత్ర ముఖ్య భూమిక పోషించిన విషయం అందరికీ తెలిసిందే..స్ధానిక సంస్ధల ఎన్నికల్లో గాని పంచాయతీ సొసైటీ ఎన్నికలలో ప్రత్యర్ధులు ఎన్నిరకాలుగా రాజకీయ ఎత్తుగడలు ప్రలోభాలకు గురిచేసిన వీటన్నటినీ ఎదురొడ్డి పొరాటం చేసిన సంగతి ఆనాటి ఈనాటి సిపిఎం నాయకులకు తెలియదా అన్నారు.డివిజన్ కమిటీ సభ్యుడిగా, రైతు సంఘం నాయకుడిగా పార్టీ కోసం అహర్నిషలు కష్టపడి అభివృద్ధికి కృషిచేయడం జరిగిందన్నారు.పార్టీ నిర్మాణ క్రమంలో ప్రత్యర్ధి పార్టీల నుండి, మావోయిస్టుల నుండి బెదిరింపులు వచ్చినా వాటన్నిటి అధిగమించిన సంగతి సిపిఎం నాయకులు మర్చిపొయారా అని ప్రశ్నించారు.తాను ఎంతో నిబద్ధతలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కష్టపడి పనిచెయ్యడం వలనే పార్టీ గుర్తించి పదవులు కట్టబెట్టారని తాను ఏనాడు పార్టీలో నాకు ఈ పదవి కావాలని అడగలేదన్నారు. సిపిఎం పార్టీ లో మురళీ ఎలా పనిచేసాడు ఆయన వ్యక్తిగతం ఏమిటి అనేది ఇప్పటి నాయకులకు మండల ప్రజలకు తెలియంది కాదన్నారు.తానేదో పార్టీ మారుతున్నానని వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని మోసం చేసి పార్టీ విడుతున్నాని సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ పార్టీ జిల్లా నాయకుల అదేశాల మేరకు పత్రికా ప్రకటన ఇవ్వడం ఆహ్యాస్పధంగా ఉందన్నారు.పార్టీ జిల్లా డివిజన్ మండల నాయకులు సిపిఎం పార్టీకి చీమలమర్రి మురళీ ఏవిధంగా నష్టం చేసాడు.ఏం మోసం చేసాడు అనే దానిపై బహిరంగ చర్చకు సిద్దమా అని ఆయన సవాల్ విసిరారు.గత కొంత కాలంగా పార్టీలోని వ్యక్తుల పొకడలు నచ్చకనే రెండేళ్లుగా పార్టీలో అంటిముట్టనట్లు వ్యహరిస్తూ వచ్చానని ఈ క్రమంలో ఇతర పార్టీ నాయకులు వారి పార్టీలోకి ఆహ్వానించనా వెళ్లలేదన్నారు.సిద్ధాంత పరంగా సిపిఎం పార్టీ విధానాలు మంచివే కాని పార్టీలోని వ్యక్తులు సిద్ధాంతాలు పక్కన బెట్టి స్వప్రయోజనాల కోసం పార్టీని తాకట్టు పెడుతున్నారని అయినా ఇన్నాళ్లు బయటకు రాలేదని కాని తనను నమ్ముకున్న నా అనుచరగణం కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీ మారాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.అసలు రాజకీయాలకే స్వస్తి చెప్పాలని అనుకున్న నని అయతే అనుచరులు కార్యకర్తలు అబీష్టం మేరకు కాంగ్రేస్ పార్టీలో అగస్టు 10న చర్లలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంఎల్ ఏ పొదెం వీరయ్య డా,వెంకట్రావు తుళ్లూరి బ్రహ్మయ్య సమక్షంలో చేరనున్నట్లు తెలిపారు.

# నూతన పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన ఎస్పీ వినీత్ జీ

**కరకగూడెం జులై 22 (మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పోలీస్ స్టేషన్ భవనాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ జీ పరిశీలించారు. నూతన భవనాన్ని అన్ని గదులను, జైల్ రూములను, పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. తదనంతరం స్టేషన్ చుట్టూ ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి మట్టి పోయించి, మొక్కలు నాటించాలని అధికారులకు సూచించారు. పాత పోలీస్ స్టేషన్లో సందర్శించి రికార్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వం వహించొద్దని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన అన్నారు. స్టేషన్ల సందర్శించే పిటీషన్ దారుని మర్యాదపూర్వకంగా వారికి న్యాయం జరిగే విధంగా లోతైన విశ్లేషణతో న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో ప్రజల్లోకి వెళ్లాలని మన అధికారులకు సూచించారు. ఈ



కార్యక్రమంలో డిఎస్పి రాఘవేంద్రరావు ఏడుళ్ల బయ్యారం సీఐ బుర్ర రాజగోపాల్ ,మణుగూరు సిఐ ముత్యం రమేష్, కరకగూడెం ఎస్ఐ రాజారామ్, ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

## పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీను

**బూర్గంపహాడ్ జులై 22 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో రానున్న జనరల్ ఎలక్షన్స్ గురించి మీటింగ్ ఏర్పాటు చేసి కార్యకర్తలకు అవగాహన కల్పించిన పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీను ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం మన మందరం కృషి చేయాలి అని పలు అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శీను టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మీ చైతన్య రెడ్డి సారపాక టౌన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అశ్వాపురం పోలీస్ స్టేషన్ ని సందర్శించిన ఐజి

**అశ్వాపురం జులై 22 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం పోలీస్ స్టేషన్ ని శనివారం ఐజి చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అశ్వాపురం పోలీసుల నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు అలాగే రికార్డులను పరిశీలించి క్రైమ్ రేట్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిధిలోని అమ్మగారి పెల్లి వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ డ్యామ్ వద్ద ఉధృతంగా పారుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మణుగూరు డిఎస్పి రాఘవేందర్రావు పాల్గొన్నారు.

# సిపిఎం నుండి చీమలమర్రి మురళి బహిష్కరణ



**చర్ల జులై 22 ( మనం న్యూస్ ) :** సిపియం చర్లమండలకమ్నిటి సభ్యుడు చీమలమర్ర మురళిని పార్టీ నుండి బహిష్కరించినట్లు సిపియం చర్ల మండల కార్యదర్శి కారం నరేష్ ప్రకటించారు. ఇకనుండి సిపియం పార్టీకి మురళికి ఎటువంటి సంబందంలేదని సిపియం మండలకమ్నిటి తెలిపింది. పార్టీ మండల కమిటీ సమావేశం మచ్చా రామారావు అధ్యక్షత న చర్ల సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసి పార్టీని మ్హెసం చేసి స్వప్రయ్హెజనాలకోసం కాంగ్రేస్ లో చేరుతున్న వారి మాటలు నమ్మవద్దని తెలిపారు. మురళి తో పాటు రామకృష్ణ (ఆర్కే), శివ, కొత్తపల్లి శ్రీను, లను కూడా బహిష్కిస్తున్నట్లు నరేశ్ తెలిపారు. గత కొంతకాలం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారని అవకాశవాదంతో పార్టీకి నష్టం చేయటం ద్వారా తొలగించడం జరుగుతుందని మురళి వ్యక్తిగా లాభాలు పొందవచ్చుగాని సమాజానికి ,ప్రజలకు పార్టీకి ఎటువంటి ఉపయ్హెగం వుండదని సిపియం పార్టీ పెర్కొన్నది. ఈ సమావేశం లో మండల కమిటీ సభ్యులు బోళ్ళ వినోద్, బందేల చంటి, పొడుపుగంటి సమ్మక్క, నాగమణి తదితులు పాల్గొన్నారు.

# శభాష్ భద్రాచలం పోలీస్



**భద్రాచలం, జులై 22( మనం న్యూస్ ) :** భర్తతో గొడవపడి గోదావరినది లో దూకడానికి వెళ్తున్న మహిళను భద్రాచలం పోలీసులు ప్రసాద్, శ్రీనివాస్, సురేష్, రామనాథం, రాజేష్ కన్న లు కాపాడారు.వివరాల్లోకి వెళితే శనివారం మధ్యాహ్నం భద్రాచలంలోని అశోక్ నగర్ కొత్త కాలనీకి చెందిన ఒక మహిళ,తన భర్త మందలించాడని మనస్తాపం చెంది గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నిస్తున్న క్రమంలో డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు అట్టి మహిళను కాపాడారు.కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మహిళను కాపాడిన పోలీసులను భద్రాచలం ప్రజలు హర్షిస్తున్నారు.

# బాధితులకు ఆర్థిక సాయం అందించిన లయన్స్ క్లబ్



**భద్రాచలం, జులై 22 (మనం న్యూస్ ) :** దుమ్ముగూడెం మండలం రామచంద్రుని పేట గ్రామం రెండు గిరిజన కుటుంబాల ఇల్లు కల్లూరు లక్ష్మి, సవలం వీర్రాజ రెండు ఇల్లు గత గురువారం కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైనాయి. స్పందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం క్లబ్ సభ్యుల సహకారంతో 50 కేజీల బియ్యం వంట సరుకులు 9000 రూపాయలు నగదును అగ్ని బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ వై సూర్యనారాయణ, క్లబ్ అధ్యక్షులు బి వెంకటరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండు శరత్ ,ఫాస్ట్ ప్రెసిడెంట్ పి. దేసప్ప, బిల్లీ పెల్లి రంగారెడ్డి, దొసపాటి రాము, పచ్చి పులుసు వెంకట సుబ్బారావు, సర్పంచి అశ్విని,స్థానిక పెద్దలు కారం పుల్లయ్య, సరియన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్య పనులు చేయిస్తున్న సర్పంచ్



**బూర్గంపహాడ్ జులై 22 (మనం న్యూస్) :** గత కొంతకాలంగా పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నా విషయం తెలిసిందే దాని వలన గ్రామం లో ఎక్కడి చెత్త అక్కడే కుప్పలు కుప్పలుగా పడి వుంది తద్వారా దుర్వాసన వెదజల్లుతోంది గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు అని అలోచించి రోజు వారి కూలీల తో పని చేయిస్తూంటే సమ్మె చేస్తున్నా పారిశుధ్య కార్మికులు అడ్డుకుంటున్నారని , యంత్రాలతో పనులు కొనసాగించాలని సర్పంచ్ నిర్ణయించారు. గ్రామ ప్రజల పట్ల ఆమె తీసుకున్న నిర్ణయం మంచిది అని సర్పంచ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తలెఇపారు. గ్రామంలో అన్ని ప్రదేశాల్లో పారిశుధ్యం చేసేందుకు కృషి చేస్తా అని గ్రామ పంచాయతీ సర్పంచ్ సిరిపురంపు స్వప్న తెలిపారు.

# ఎస్సైగా రాజ్ కుమార్



**బూర్గంపహాడ్ జులై 22 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టి పి సంతోష్ కుమార్ బదిలీ అయ్యారు. వారి స్థానంలో మణుగూరు పని చేస్తున్న రాజకుమార్ బూర్గంపహాడ్ కి రానున్నారు. ఇక్కడ పని చేస్తున్న సంతోష్ ఇప్పుడు కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి స్టేషన్కు బదిలీ అయ్యారు .

# కార్యకర్తలను నట్టేట ముంచిన ఎంఎల్ఏ హరిప్రియ నాయక్

## కాంగ్రెస్ గిరిజన నాయకులు బెల్యా నాయక్ విమర్శ

**ఇల్లందు జూలై 22 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథి జాతీయ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకుడు బెల్యా నాయక్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్‌లో గెలిచిన హరిప్రియ కార్యకర్తలను నట్టేట ముంచారని విమర్శించారు.ోజు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే మీ పరిస్థితి ఏమిటి? రేవంత్ రెడ్డి చుట్టూ తిరిగి ప్రదక్షణలు చేసి రేవంత్ రెడ్డి ద్వారా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ పంది ఈరోజు రేవంత్ రెడ్డిని విమర్శిస్తారా. మీరేంటో మీ సాయి ఏంటో నాకు తెలవదా అని అన్నారు. చదువుకున్న వారు విజ్ఞానవంతులు పార్టీ పరంగా న్యాయం చేస్తారని నమ్మితే మమ్ములందరిని నట్టేట ముంచి నీ స్వార్థం కోసం పార్టీ మారింది మీరా మేము అని విమర్శించారు. ఇప్పటికైనా మేక వన్నె పులులు లాగా కాకుండా యదార్థాన్ని గుర్తించి మసులుకోవాలని హితువు పలికారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహాయ సహకారాలతోటి గెలిచి వారి కష్టాన్ని వార శ్రమని అమ్ముకొని టిఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీలోకి పోయిన నీవు ముందుగా నీకు మాట్లాడే అర్హత లేదని ఆత్మ సాక్షిగా విమర్శించుకోవాలని నిందించారు. అసలు మీరు మనుషులేనా మీకు సిగ్గు. నీతి. నిజాయితీ. ఉందా మీవి ఒక బ్రతుకేనా అని హేళన చేశారు . మరొకసారి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడితే నాలుక తెగ కోస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ నాలుగు నెలలు బుద్ధిగా మీ పని మీరు చేసుకోండి ఎందుకంటే రాబోయే ఎలక్షన్లలో చిత్తు, చిత్తుగా, మీరు ఓడిపోవడం ఖాయమన్నారు.

### ఎన్నికల వ్యూహాలపై చర్చ

ప్రెస్ మీట్ అనంతరం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి రాబోయే ఎలక్షన్లలో ఇల్లందు సీటు గెలుచుకోవడం కోసం అనుసరించాల్సినటువంటి వ్యూహ రచన చేస్తూ కార్యకర్తల సలహాలు, సూచనలు, విన్న అనంతరం



బెల్యానాయక్ మాట్లాడుతూ తనదైన శైలిలో దిశా, నిర్దేశం, చేశారు. తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం సంసిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. కనీసం 30 వేల మెజారిటీ తో గెలిపించుకోవాలని ఎవ్వరికి టికెట్ వచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని హస్తం గుర్తు కోసం పనిచేయాలని ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లాగా పనిచేసి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులి సైదులు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దళ్ సింగ్ నాయక్, డాక్టర్ శంకర్ నాయక్, ఉపాధ్యాయ సంఘ నేత శంకర్ నాయక్, బానోత్ విజయలక్ష్మి, రాష్ట్ర ఎస్టీ సెల్ కన్వీనర్ డాక్టర్ రవి, ఆరెం పాపారావు, పట్టణ ఉపాధ్యక్షులు జట్టి కిషోర్, ఐజాక్, సైదమ్మా, పట్టణ కార్యదర్శి వాసుదేవ్, పట్టణ ఎస్టీ సెల్ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, ఇల్లందు పట్టణ సీనియర్ నాయకులు జీవి భద్రం, ఆర్ జగన్నాథం, ఈశ్వర్ గౌడ్, వెంకట్ నారాయణ, కే లక్ష్మణరావు, ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం, ఐ ఎన్ టి సి సెంట్రల్ కమిటీ నాయకులు మహబూబ్, తోట వెంకటేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకులు చంద్రకళ, పట్టణ నాయకులు చెంచమ్మ, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సుమిత్ కోరి, ఎం కమల్, కృష్ణ, సలీం, ఖాయం రమేష్, ఇంకా ఇతరులు పాల్గొన్నారు,



# గ్రామపంచాయతీ వర్కర్లపై కేసీఆర్ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

**ఇల్లందు జూలై 22 (మనం న్యూస్) :** 17 రోజులుగా నిర్వదిక సమ్మె చేపట్టిన కార్మికుల పట్లఏమాత్రం స్పందించకుండా ఉన్న కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు పట్టణం మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన దీక్ష శిబిరం వద్దకు వెళ్ళి శనివారం గ్రామపంచాయతీ వర్కర్లకు సంఘీభావం ప్రకటించారు. కరోనా టైములో గ్రామపంచాయతీ వర్కర్స్ సేవలు మరువలేనివని వారు చేసిన సేవలకు అవార్డులు వస్తే రాష్ట్ర ప్రభుత్వం పండుగలు చేసింది కానీ వారికి కనీస జీతభత్యాల గురించి పట్టించుకోలేదని తెలిపారు. తక్షణమే గ్రామపంచాయతీ వర్కర్ల న్యాయమైనడిమాండ్పరిష్కరించాలని ఆయన డిమాండ్చేశారు

# మణిపూర్ బాధ్యులను శిక్షించాలి

**ఇల్లందు జూలై 22 (మనం న్యూస్)** : ఇల్లందు బి ఎస్ ఎస్ ఎం కార్యాలయంలో శనివారం బి ఎస్ ఎస్ ఎం మహిళా రాష్ట్ర కమిటీ వారు ఏర్పాటుచేసిన సమావేశంలో బి ఎస్ ఎస్ ఎం మహిళా నాయకులు పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ....మణిపూర్ రాష్ట్రంలో గత కొంతకాలం నుండి గిరిజనేతరులకు కుకి గిరిజన తెగల మధ్య యుద్ధం, రాష్ట్రం రావణ కాస్టంలా మారుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పటిష్ట చర్యలు తీసుకోకపోవడం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవ తీసుకొని బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిటీ టీమ్...రచ్చ సుజాత, వర్స మంగ, ఈసం నర్సమ్మ, ఈసం నాగలక్ష్మి, గుగులోత్ సుష్మ, ఊకె భవాని ఖండన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈసం రవి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వర్స వెంకన్న, టేకులపల్లి మండల అధ్యక్షులు సూరే సీతారాములు, మండల కార్యదర్శి పడిగ ఏర్రయ్య, ఇల్లందు మండల అధ్యక్షులు కిన్నెర రామకృష్ణ, ఇల్లందు నియోజకవర్గ ఇంఛార్జి భద్రయ్య..తదితరులు పాల్గొన్నారు.



# యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి..

**దమ్మపేట, జూలై 22(మనం న్యూస్) :** దమ్మపేట మండలంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కు దమ్మపేట మండల యాదవులు శనివారం వినతి పత్రం. మండలంలో సుమారుగా 5000 మందికి పైగా యాదవులు ఉన్నారని, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి, ఫంక్షన్లు నిర్వహించుకోవడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. రెండో విడతలో మండలంలో కొంతమందికి గొర్రెల పంపిణీ నిలిచిపోయిందని తెలియ జేయడంతో వెంటనే ఉన్నత అధికారులతో మాట్లాడి త్వరలో గొర్రెల పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు దోడ్డకుల రాజేశ్వర రావు దమ్మపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు జొనుబోయిన శ్రీనివాసరావు, కార్యదర్శి నూనె శ్రీనివాసరావు, యాదవ సంఘం నాయకులు మల్లాది గంగరాజు, రాసూరి వేణుగోపాలరావు, కోట వెంకటేశ్వరరావు, రామకృష్ణ, కోట రాజీవ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# ధనసరి సూర్యకు రావుల కృష్ణ ఘన సన్మానం

**మణుగూరు జూలై 22 (మనం న్యూస్)** :ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క కుమారుడు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు దనసరి సూర్య సేవలను గుర్తిస్తూ అధిష్టానం కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర సెక్రెటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ యువజన నేత రావుల కృష్ణ మణుగూరు లో కృష్ణ రావుల యువసేన



ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రావుల కృష్ణ మాట్లాడుతూ... దినదినాభివృద్ధి చెందుతూ... యూత్ జొడో యాత్ర, రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలలో యువత ఎక్కువ పాల్గొనే విధంగా కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ ఫలాలు వివరిస్తూ... పార్టీని బలోపేతం చేయడంలో చేసిన విశేష కృషి ని గుర్తించిన ప్రెసిడెంట్ బీవీ శ్రీనివాస్, ఇంఛార్జి కృష్ణ అల్లవారు లకు ధన్యవాదాలు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ... నియోజకవర్గ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న దనసరి సూర్య వచ్చే ఎన్నికల్లో టికెట్ తెచ్చుకుని హస్తం గుర్తు పైన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు సూర్యను వరించాలని ఆకాంక్షిస్తూ... స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అరేం ప్రశాంత్ (సామాజిక సేవా కార్యకర్త) జీఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు, కోరం రమేష్, పినపాక యువజన నాయకులు సతీష్, ఎన్ ఎస్ యూఐ జిల్లా నాయకులు ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

# మణిపూర్ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి: ప్రెస్ క్లబ్

**భద్రాచలం, జూలై 22( మనం న్యూస్ ) :** మణిపూర్లో సభ్య సమాజం తలదించుకునేలా మహిళలను నగ్న ప్రదర్శన చేయించి ,వారిపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం డిమాండ్? చేసింది. ఈమేరకు శనివారం అంబేద్కర్?



సెంటర్లో ప్రెస్? క్లబ్ సభ్యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.రమణారెడ్డి, మొబగాపు ఆనంద్ కుమార్, సౌమరౌతు శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బాధ్యులను గుర్తించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు ఆందోళన కల్గిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్‌ని పరామర్శించిన విజయ్ గాంధీ

**బూర్గంపహాడ్ జులై 22 (మనం న్యూస్)** : మాజీ కేంద్రమంత్రివర్యులు తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు-అపారమైన రాజకీయ పరిజ్ఞానం కలిగిన పెద్దలు శ్రీ పోరిక బలరాం నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో



బాధపడుతున్నారు. శనివారం ఆయనను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీబట్టా విజయ్ గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.

# మణిపూర్ హింసకాండ దోషులను కఠినంగా శిక్షించాలి...

## ఆదివాసి యువకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ..

**కరకగూడెం జులై 22(మనంన్యూస్):** మండలం కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ తో మణిపూర్ బాధిత మహిళలకు సంగీభావం తెలియజేసిన ఆదివాసీ గిరిజన బిడ్డలు.తక్షణమే నేరస్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఆదివాసీ ప్రజలు.మణిపూర్ సంఘటనలో ఆదివాసీ మహిళలను అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ దుండగుల దిష్టిబొమ్మలను దహనం



చేయడం జరిగింది.మణిపూర్ లో ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి కొందరు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడడం ఇది అవమానవియ సంఘటన అని అన్నారు.ఇటువంటి సంఘటన సభ్య సమాజానికి సిగ్గు చేటన్నారు. ఈ సంఘటనపై దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దుండగులను శిక్షించాలని ఆదివాసీలు డిమాండ్ చేశారు.

# 10వేల మందికి లైసెన్స్‌లివ్వడం కర్తవ్యం..

## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

## సెప్టెంబర్ 23 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది

## కేవలం 15 రోజుల్లోనే మొత్తం 2వేల మందికి లైసెన్స్



**ఖమ్మం, జూలై 22(మనం బ్యూరో) :** ఖమ్మం నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే బాధ్యత తీసుకున్నానని, 10వేల మందికి ఇవ్వాలనేది తమ కర్తవ్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. వీడియోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత లైసెన్సు లో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) ధృవ పత్రాలను శనివారం మంత్రి పంపిణి చేశారు .గడచిన మూడు రోజులుగా 602 మంది ఎల్ఎల్ఆర్‌కు దరఖాస్తు చేసుకోగా, నేటి వరకు మొత్తం దాదాపు 2వేల మంది లైసెన్సులు ఇచ్చినట్లు తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనేదే తన సంకల్పమన్నారు. ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఈ మహత్తర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ మేళా ప్రారంభించిన పదిహేను రోజుల్లోనే దాదాపు 2వేల మందికి లైసెన్స్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్‌టిఓ కిషన్ రావు, జిల్లా ఆర్‌టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంవిఐ వరప్రసాద్, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, ఆర్‌జెసి కృష్ణ, కన్నం ప్రసన్న కృష్ణ, పిన్ని కోటేశ్వరరావు, రావూరి సైదుబాబు, తన్నీరు శోబారాణి, సైదా రావు తదితరులు ఉన్నారు.

# వరి నారుమడులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

## మండల వ్యవసాయ అధికారి దేశ బోయిన అరుణకుమారి

**నేలకొండపల్లి, జూలై 22 (మనం న్యూస్):** వరి నారుమడులలో చీడపీడలు, తెగుళ్ల నివారణకు సరైన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని దేశబోయిన అరుణకుమారి తెలిపారు. శనివారం మండలంలోని బోదులబండ గ్రామంలో రైతులు తమ పొలాలలో పోసిన నారుబడును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు నారుమడులలో నారు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు అందించారు. నారుమడిలో 10 నుంచి 15 రోజుల కాల వ్యవధిలో కార్బోఫ్యూరాన్ త్రీజీ గుళికలు కేజీ లేదా ఫోరేట్ గుళికలు ఒక కేజీ వరకు నారుమడులలో చల్లడం ద్వారా కాండం తొలుచు పురుగు, గొట్టాల పురుగును అరికట్టవచ్చన్నారు. నాటు వేసే ముందు నారును కట్టలు కట్టి నారుమడిలో క్లోరోపైరీపాస్ చల్లి వేర్లు పూర్తిగా మునిగేటట్లుగా ఐదు నుండి ఆరు గంటలు వరకు నానబెట్టుకోవాలన్నారు. నారు యొక్క పై కొనలు కత్తిరించి నాటు వేసుకోవడం వలన పురుగుల గుడ్లను నివారించవచ్చన్నారు. నాటు వేయడానికి ముందు ఎకరాకు 20 కేజీల జింక్ సల్ఫేట్ ను దమ్ములో కలియ దున్నడం వలన జింకు లోపాలను సవరించవచ్చన్నారు.



నాటు వేసేటప్పుడు ప్రతి రెండు లేదా మూడు మీటర్ల వరకు కాలిబాటలు తీసుకోవడం వలన అగ్గి తెగులును నివారించవచ్చన్నారు. ప్రస్తుత వర్షాల సమయంలో నార్లు పోసేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. రైతులు స్వల్పకాలిక రకాలను వెదజల్లే పద్ధతిలో నాటుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు.

# ఫెర్టిలైజర్ షాపులు తనిఖీలు చేసిన ఏడిఏ



**కరకగూడెం, జులై 22 (మనం న్యూస్):** కరకగూడెం మండల పరిధిలోని పలు ఫెర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయ శాఖ డివిజనల్ అధికారి తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పలు షాపులలో రికార్డులను పరిశీలించి ఏ కంపెనీల మందులు వాడుతున్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నకిలీ పురుగు మందులు, విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్స్ కూడా పూర్తిగా రద్దు చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు అమ్మే ప్రతి వస్తువు కు రశీదులు కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. రైతులకు కూడా రసీదులు తీసుకోవాలని దాని ద్వారా ఏదైనా నష్టం వాటిలినప్పుడు కంపెనీ అధికారులను నిలదీసి రైతులకు ఆర్థిక సహాయం అందించవచ్చని వారు తెలిపారు. లైసెన్స్ షాపుల వద్ద మాత్రమే రసీదులు తీసుకొని రైతులు పురుగుమందులు ఎరువులు తీసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో చటర్జీ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ప్రశాంత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ నూతన అధ్యక్షుడిని కలిసిన బుల్లెట్ కృష్ణ

**మరిపెడ, జూలై 22(మనం న్యూస్):** బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డిలను భాజాపా నాయకులు బుల్లెట్ కృష్ణ బీజేపీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ నాంపల్లిలో శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు సొలంకి శ్రీనివాస్, తుటుపల్లి రవి ఉన్నారు.

# ఇల్లందు సింగరేణి లో 25న వాహనాల లక్కీ డ్రా నిర్వహణ

## ఏరియా జిఎం జాన్ ఆనంద్

## 24న ఆయుర్వేద వైద్య శిబిరం



**ఇల్లందు జూలై 22 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి జిఎం కార్యాలయం నుండి శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో జిఎం జాన్ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని ఏరియా హాస్పిటల్ నందు నిర్వహణకు 2 నాన్ ఎ.సి అంబులెన్స్ వాహనాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 25వ తేదీన లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని, జూన్ నెలలో టెండర్లు కోరుతూ ప్రకటన విడుదల చేసింది. అట్టి 2 నాన్ ఎ.సి అంబులెన్స్ వాహనాలను ఎ.సి అంబులెన్స్ వాహనాలుగా సింగరేణి యాజమాన్యం మార్చడం జరిగినదని, అట్టి ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలో టెండర్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి జి.యం కార్యాలయం లో ఈ నెల 25వ తేదీన సా.03.30 గంటలకు లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయడం జరుగుతుందని,కావున టెండర్లు వేసిన అభ్యర్థులందరూ సకాలంలో లక్కీ డ్రా నిర్వహణలో హాజరు కావాలని ఇల్లందు ఏరియా జి.యం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలోతెలిపారు.

### జులై 24వ తేదీన ఆయుర్వేద వైద్య శిబిరం

ఇల్లందు ఏరియా లోని సింగరేణి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఇల్లందు పరిసర గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, డాక్టర్ విశ్వనాధ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో సింగరేణి సేవాసమితి వారి ద్వారా ఆయుర్వేద వైద్యశిబిరం ది.24.07.2023న ఉదయం 10.00 గంటల నుండి మ.2 గం.ల వరకు సి.ఇ.ఆర్.క్లబ్ జె.కె. కాలని నందు నిర్వహించబడునని ఇల్లందు ఏరియా జి.యం.జాన్ ఆనంద్ తెలిపారు.కావున కార్మికులు వారి కుటుంబ సభ్యులు పరిసర గ్రామ పట్టణప్రాంత ప్రజలు విశ్వనాధ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ హైదరాబాద్ ఉచిత ఆయుర్వేద వైద్య సేవలు వినియోగించుకోనగలరని, వీరు తగిన లాభాపేక్ష లేకుండా మందులు తగుమూల్యముతో ఇచ్చెదరని, వీరు షుగర్, పక్షవాతము, చర్మ ఎయిడ్స్, సంతానము కొరకు అన్నిరకముల క్యాన్సర్ దీర్ఘకాలికవ్యాధులను, పరీక్షించెదరని తెలిపారు.



# ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయలక్ష్మి పాదయాత్ర

**ఇల్లందు జూలై 22 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయలక్ష్మి శనివారం ఇల్లందు మండలం తో పాటు గార్ల మండలం. అంజనాపురం. బోయగూడెం .పెద్దకిష్టాపురం. మాలగూడెం. లచ్చునాయకునితండాగ్రామాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బానోతు విజయలక్ష్మి విస్తృతంగా పర్యటించారు.గ్రామంలో ప్రజల కష్టాలు తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ విధంగా లబ్ధి చేకూరుస్తాను వారికి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తు పాదయాత్ర కొనసాగించారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్య పడద్దని అందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు విజయలక్ష్మి ఆమెతో పాటు భర్త బానోత్ కిషన్ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసి సెక్రెటరీ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహంలో దరఖాస్తులకు ఆహ్వానం

**మరిపెడ, జూలై 22(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో ఉన్నత చదువులు చదువుకునేందుకు ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలని మరిపెడ వసతిగృహ సంక్షేమ అధికారిణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, బీఈడీ, టీటీసీ మొదలగు కోర్సులు చదివేవారు హాస్టల్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకునేవారు ఈ క్రింది 9948322446, 6305208131, 6281718795 నంబర్లకు సంప్రదించాలన్నారు.

# రైతు బీమా సవరణలు చేసుకోవాలి

**మరిపెడ, జూలై 22(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని రైతులు రైతు బీమా పథకానికి సంబంధించి సవరణలు చేసుకోవాలని మరిపెడ వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత తెలిపారు. శనివార ఆమె మండలంలోని వీరారం గ్రామంలో రైతులతో మాట్లాడుతూ 2023 ఏడాదికి గానూ రైతు బీమా పథకంలో రైతు వివరాలు సరిచేసుకోవడం కోసం వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరన్నారు. చనిపోయిన నామిని వివరాలను రైతులు మార్చుకోవచ్చని, గతేడాది 18ఏళ్లు నిండని వారు ఈ ఏడాది 18ఏళ్లు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.